రుణాల మంజూరులో ముందున్నాం

సిద్దిపేట, జూలై 25 : మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడంలో సిద్దిపేట మొద టి స్థానంలో ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ కడ వేర్గు మంజులారాజనర్సు అన్నా రు. సిద్దిపేట మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ ద్వారా దేశ వ్యాప్త గుర్తింపు లభించిందన్నారు. గురు వారం పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో మహిళా శక్తి పథకం, వీధి కుక్కల బెడద, సీజనల్ వ్యాధుల నివారణపై పట్టణ ఆర్పీలు, టీఎల్ఎఫ్ ఓబీలు, మహిళా స్వ యం సహాయక బృందాల సభ్యులకు నిర్వ హించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. సిద్దిపేట స్టీల్ బ్యాంకు భారత ఆర్థిక సర్వేలో చోటు లభించడంలో ఆర్పీలది కీలకపాత్ర అన్నారు. మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు, మున్సిపల్ పాలకవర్గం, అధికా రుల కృషితో నేడు సిద్దిపేటకు దేశ స్థాయి లో గుర్తింపు లభించిందన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మెప్మా డీఎం సీ హనుమంత రెడ్డి, టీఎంసీ సాయి కృష్ణ, ఆర్పీ రమ్య జ్యోతి, మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

సిద్దిపేట : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

దుబ్బాక : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితారెడ్డి

వ్యాపార, ఉపాధి రంగాల్లో మహిళలు రాణించాలి

దుబ్బాక, జూలై 25 : స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు రుణాలను సద్వి నియోగం చేసుకొని వ్యాపార, ఉపాధి తదితర రంగాల్లో రాణించాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి సూచిం చారు. గురువారం దుబ్బాక మున్సిపల్ కార్యా లయంలో మహిళా సంఘాల అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ , మిషన్ శక్తి-జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మెప్మా ఆర్పీ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, చట్టాలు, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా సంక్షేమాధికారి శారద, మున్సిపల్ కమిషనర్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి

బెజ్జంకి, జూలై 25 : పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రభుత్వం వెంటనే మంజూ రు చేయాలని పీఆర్‌టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ కోరారు. మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. మండలాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సిం హారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సురేందర్‌రెడ్డి, మాలతి, ధర్మ య్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

గొట్టం నర్సవ్వ (ఫైల్)

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 25 : మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన గొట్టం నర్సవ్వ (80) మూడు రోజుల క్రితం అదృశ్యమైంది. ఈ నెల 23న రాత్రి నర్సవ్వ తన పెద్ద కుమారుడు గొట్టం మల్లా రెడ్డి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. నర్సవ్వ కోసం ఆమె ముగ్గురు కుమారులు, బంధువులు వివిధ చోట్ల వెతి కినా ఆచూకీ లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సిం గ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై జగదీశ్వర్ తెలిపారు. వృద్ధురాలి ఆచూకీ తెలిస్తే 9912034975 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

కొమురవెల్లి, జూలై 25 : మండలం లోని గురువన్నపేట పంచాయతీ కార్యదర్శి స్వర్గం సతీశ్ ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గురువారం పంచాయతీ కార్య దర్శి సతీశ్‌ను గ్రామస్తులు సన్మానించారు. అనంతరం ఆయన గ్రామానికి చేసిన సేవ లను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు స్పాట్ అడ్మిషన్లు

చేర్యాల, జూలై 25 : పట్టణంలోని తెలం గాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశా లలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు పొందవ చ్చని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పుల్లయ్య గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ హత్నూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళా శాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్‌కు హాజరై చేర్యాల కళాశాలలో సీఈసీలో ఖాళీగా ఉన్న సీట్లు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు మార్చి 2024 పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించి ఉండాలని, తల్లి దండ్రులు వార్షిక ఆదాయం రూ.2లక్షలు(అర్బన్), రూ.1లక్ష50వేలు(రూరల్ ప్రాం తం)లో కలిగి ఉండాలన్నారు. ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే స్పాట్ అడ్మి షన్లకు విద్యార్థులు సర్టిఫికెట్లతో హాజరై చేర్యాల గురుకులంలో అడ్మిషన్ తీసుకోవా లన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ అన్యాయం

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, జూలై 25 : పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవ డం సిగ్గుచేటు అని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గుజ్జ రాజు, గుండెవెల్లి వేణులు అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రం లో భారత రాష్ట్ర సమితి విద్యార్థి, యువ జన విభాగాల ఆధ్వర్యంలో కేంద్ర ప్ర భు త్వం నిరంకుశ వైఖరికి నిరసనగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురువారం వి నతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొలను రఘు, మన్నే ఆనంద్, కామ శ్రీను, చెట్టుపల్లి భానుచందర్, పడిగే లింగం, రాజశేఖర్‌రెడ్డి, రాజిరెడ్డి, సాయి కుమార్, మహేశ్, రామ కృష్ణ, అనిల్, బెజ్జంకి తిరుపతి, సాయి, జానకి చందు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రబడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

సిద్దిపేట కమాన్, జూలై 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారం గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎ ఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. గురువారం వారు సిద్దిపేటలో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.3శాతం అని, ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ అన్నారు. గత బడ్జెట్‌లో విద్యారం గానికి రూ. 21, 389 కోట్లు కేటాయిస్తే అది ప్రస్తుతం 21,292 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య ఏ మాత్రం అభివృద్ధి కాదన్నారు. తక్షణమే బడ్జె ట్‌ను సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తు న్నట్లు తెలిపారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్ల కూల్చివేత

హుస్నాబాద్‌టౌన్, జూలై 25 : సీడీఎంఏ ఆదేశాల మేరకు పట్టణంలోని ఒకటో వార్డు లో శిథిలావస్థకు చేరిన ఇండ్లను మునిసిపల్ అధికారులు గురువారం కూల్చివేశారు. వా ర్డు పరిధిలోని నాలుగు ఇండ్లు శిథిలావస్థకు చేరిన వాటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో శిథిలమైన ఇండ్లలో నివసిం చడం సరికాదని, ప్రజలకు టీటీసీ భవనంలో పునరావసం కల్పిస్తామని తెలిపారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ నళినిదేవి, ఎల్లయ్య, శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బంగారు నంది అవార్డులు అందజేత

బి.సత్తయ్యకు బంగారు నంది అవార్డు అందజేస్తున్న శ్రీ ప్రగతి ఫౌండేషన్ ప్రతినిధులు

కొండపాక (కుకునూరుపల్లి), జూలై 25 : విద్యారంగంలో అందించిన సేవలకు కుకు నూరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు బి.సత్తయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కురెల్లి శ్రీని వాస్‌రెడ్డిలకు ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని హబ్సీగూడలో సుప్రభాత్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు నంది అవార్డులను అందజే శారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ విద్యారంగంలో చేసిన సేవలను గు ర్తించి అవార్డులను అందజేసినట్లు తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి ప్రత్యక్షం

మద్దూరు పోలీసులను కలిసిన యాటెల్లి శ్రీకాంత్, కుటుంబ సభ్యులు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్11: తమిళ నాడు రాష్ట్రంలో మూడు నెలల క్రితం అదృ శ్యమైన మద్దూరు మండలంలోని మర్మా ముల గ్రామానికి చెందిన యాటెల్లి శ్రీకాంత్ ఎట్టకేలకు తన స్వగ్రామానికి చేరుకున్నాడు. మే 3న శ్రీకాంత్ గ్రామంలోని బత్తిని కనక య్యకు చెందిన లారీపై నూకలలోడ్‌తో అదే గ్రామానికి చెందిన డ్రైవర్ నూకల పూర్ణచంద ర్‌రెడ్డితో కలిసి తమిళనాడు రాష్ట్రంలోని నాం కల్ జంక్షన్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో శ్రీకాం త్ తమిళనాడులో అదృశ్యం కావడంతో మే 7న పూర్ణచందర్‌రెడ్డి ఒక్కడే గ్రామానికి తిరిగి వచ్చారు. దీంతో శ్రీకాంత్ భార్య కవిత తన కుటుంబసభ్యులతో కలిసి తమిళనాడుకు వెళ్లి అక్కడి పోలీసులకు భర్త మిస్సింగ్‌పై ఫిర్యాదు చేసింది. అక్కడి పోలీసులు స్పందించకపోవ డంతో మద్దూరు పోలీసులను ఆశ్రయిం చింది. జూన్ 11న కవిత తన భర్త అచూకీ తెలియజేయాలని గ్రామంలోని లారీ ఓనర్ బత్తిని కనకయ్య ఇంటి ఎదుట కుటుంబస భ్యులతో కలిసి ఆందోళనకు దిగింది. ఈ నేప థ్యంలో మద్దూరు పోలీసులు '0' ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసి తమిళనాడులోని నాంకల్ పోలీసులకు కేసును బదిలీ చేశారు. ఇక్కడి పోలీసులు సైతం తమిళనాడుకు వెళ్లి శ్రీకాంత్ అచూకీ కోసం వెతికినా ప్రయో జనం లేకపోయింది. మూడు నెలలుగా ఏమ య్యాడో అనుకున్న శ్రీకాంత్ ఎట్టకేలకు తన ఇంటికి చేరుకొని కుటుంబసభ్యులను ఆశ్చ ర్యానికి గురిచేశాడు. గురువారం యాటెల్లి శ్రీకాంత్ తన కుటుంబసభ్యులతో కలిసి పోలీ సులను కలిశారు.

కల్వర్టు నిర్మాణానికి కృషి చేయాలి

చేర్యాల, జూలై 25 : చేర్యాల-హైదరా బాద్ రహదారిలో కడవేర్గు సమీపంలోని రోడ్డుపై చెరువు మత్తడి నీరు పారుతుండ డంతో రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, వెంటనే కల్వర్టు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం నాగపురి, కడవేర్గు, పెద్దరాజు పేట, పోతిరెడ్డిపల్లి, శభాష్‌గూడెం గ్రామాలకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూ రి ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజే శారు. నాయకులు గూడెపు మహేశ్, ఆరుట్ల వినీత్, బాలచంద్రం, వెంకటస్వామి, డేవిడ్, బాబు, బాలయ్య పాల్గొన్నారు.

మిద్దె తోటల పెంపకం భేష్

సిద్దిపేట, జూలై 25 : మిద్దె తోటల పెంప కంతో నాణ్యమైన కూరగాయలు, పండ్ల మొక్కలను పండించ వచ్చని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి అన్నారు. బుధ వారం సిద్దిపేట పట్టణంలోని దంత వైద్యుడు స్వామి ఇంటిపై పెంచుతున్న తోటలను పరిశీలించారు. ఈ మిద్దెపై సుమారు 250 పైగా పూలు, పండ్ల మొక్క లు కూరగాయలు ఏకబిలం కర్పూరం తది తర రకాల మొక్కలను పెంపకాన్ని ఆమె పరి శీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వామిని అభినందించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

కొమురవెల్లిలో బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న డీపవో మహేశ్

కొమురవెల్లి, జూలై 25 : రైతులకు ఇబ్బం దులు లేకుండా చూడాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి పి.మహేశ్ అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ జిల్లా లీడ్ మేనేజర్ హరిబాబును డీఏవో కలిసి రైతుల రుణమాఫీకి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.లక్షలోపు పంట రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ అధికా రులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్ర మంలో ఏవో నరేశ్, బ్యాంకు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

యూబీఐని సందర్శించిన డీపవో

కొండపాక (కుకునూరుపల్లి), జూలై 25 : మండలంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను సిద్దిపేట జిల్లా వ్యవసా యాధికారి మహేశ్, జిల్లా లీడ్ బ్యాంకు మేనే జర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భం గా రైతు రుణమాఫీ ప్రక్రియను పరిశీలించా రు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవిశం కర్, ఏవో ప్రియదర్శిని, ఏఈవో మౌనిక తది తరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మినుదొడ్డి జూలై 25 : వాన కాలంలో సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఉపవైద్యాధికారి రేవతి అన్నారు. గురువారం కాజీపూర్ గ్రామాన్ని సందర్శించి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. డెంగీ, మలే రియా డయేరియా వ్యాధులు రాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కొండపాక (కుకునూరుపల్లి), జూలై 25 : రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవా లని గజ్వేల్ ఏడీఏ బాబునాయక్ అన్నారు. గురువారం కుకునూరుపల్లిలో రైతుబీమా పక్రియ నమోదును పరిశీలించారు. ఈ సంద ర్భంగా జూన్ 28 నాటికి నూతనంగా పాస్ బుక్‌లు పొందిన 18 నుంచి 59 ఏండ్ల వయసు కలిగిన రైతులు పాస్‌బుక్ లేదా తహ సీల్దార్‌తో డిజిటల్ సంతకం అయిన పేపర్, ఆధార్‌కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కా ర్డు జిరాక్స్‌తో పాటు దరఖాస్తు ఫారం నింపి ఆగస్టు 5లోపు ఏఈవోలకు ఇవ్వాలన్నారు.

దుద్దెడలో మమ్మురంగా పారిశుధ్య పనులు

కొండపాక(కుకునూరుపల్లి), జూలై 25 : మండలంలోని దుద్దెడలో గ్రామ ప్రత్యేకాధి కారి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి ఆధ్వర్యంలో గురువారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భం గా ఎంపీడీవో మాట్లాడుతూ..తడి, పొడి చెతస్తు వేరు చేసి ఇవ్వాలని కోరారు. వాన కాలం నేపథ్యంలో వ్యాధులు ప్రభలే అవ కాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

పశు పాలకులకు మొండి చెయ్యి

మాట్లాడుతున్న శ్రీహరి యాదవ్ తదితరులు

సిద్దిపేట, జూలై 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గొర్రెల కాపరులకు ప్రతి లబ్ధిదారునికి రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని చెప్పి నేడు బడ్జెట్‌లో నిధులు కే టాయించకపోవడం దారుణమని అఖిల భా రత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, గొ ర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు పోచ బోయిన శ్రీహరి యాదవ్ అ న్నారు. గురువారం సిద్దిపేటలోని జీకేఎస్ ఎస్ కార్యాలయంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య, కార్యదర్శి పత్తి వెంకటేశ్ యాదవ్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో పశుపాలకులకు మొండి చెయ్యి చూపారని, రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గొల్ల కురుమలను కాంగ్రెస్ సర్కార్ ఎండ బెట్టిందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం వాటా దక్కే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

అక్బర్‌పేట-భూంపల్లి తహసీల్దార్‌గా చంద్రశేఖర్

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూలై 25 : అక్బర్‌పేట-భూంపల్లి మండల తహసీల్దార్‌గా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లా డుతూ గ్రామాల్లోని ప్రజలు తహసీల్ కార్యాలయానికి నేరుగా వచ్చి తమ సమ స్యలను పరిష్కరించుకోవాలని సూ చించారు.

ఇంటి పన్నులు చెల్లించండి

వర్గల్, జూలై 25 : సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరిం చాలని వర్గల్ మండలం నెంటూర్ పంచా యతీ కార్యదర్శి కిరణ్మయి తెలిపారు. గ్రా మంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్య లపై ఎప్పటికప్పుడూ సఫాయి కార్మికులకు మానిటరింగ్ చేస్తున్నట్లు, కలుషితమైన నీళ్లు తాగవద్దని, కాచి చల్లార్చిన నీటినే వాడాలని గ్రామస్తులకు సూచించారు.

సింగాయిపల్లికి దారేది ?

నీటిమడుగులా మారిన సింగాయిపల్లి రోడ్డు

వర్గల్, జూలై 25 : మండల పరిధిలో ఐదు రోజుల నుంచి ముసురు వర్షానికి గ్రామాలకు వెళ్లే దారులన్నీ బురదమయం గా మారాయి. ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిలిచి చెరువు, కుంటలను తలపిస్తు న్నాయి. మండలంలోని సింగాయిపల్లి ప్రధాన దారి వర్షపు నీటితో మడుగును తల పిస్తున్నది. దీంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబం ధిత అధికారుల స్పందించి చర్యలు తీసుకో వాలని కోరుతున్నారు.

'చలో ఢిల్లీ'కి తరలిరావాలి

సిద్దిపేట, జూలై 25 : వర్గీకరణ లక్ష్యంగా ఆగస్టు 9న ఢిల్లీలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా నుంచి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఈ మేరకు గురువారం సిద్దిపేటలోని అంబే ద్కర్ సర్కిల్‌లో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో నాయకులు యాద గిరి, రాజమల్లయ్య, మల్లేశం పాల్గొన్నారు

వీధి కుక్కలతో అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో చర్చిస్తున్న చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, జూలై 25 : వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్న కారణంగా పట్టణవాసులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ వైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లా డుతూ కుక్కలకు ఆపరేషన్లు చేసేందుకు వెట ర్నరీ వైద్యులతో మాట్లాడినట్లు తెలిపారు. సమావేశంలో వెటర్నరీ ఏడీ రమేశ్, కమిష నర్ నర్సయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్, జూలై 25: ఆర్టీసీ సంస్థ అ మలు చేస్తున్న కార్గో సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామారావు కోరారు. గురువారం హుస్నాబాద్ ఆర్టీసీ బ స్టాండ్ ఆవరణలోని కార్గో కార్యాలయాన్ని ఆ యన సందర్శించి అక్కడ అందిస్తున్న సేవల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆగస్టు 19న రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులు నేరుగా వెళ్లి తమ సోదరులకు రాఖీ కట్టలేని పరిస్థితుల్లో కార్గో ద్వారా పంపించి రాఖీలు సకాలంలో చేరేలా అవకాశం ఉందన్నారు. ఇతర కొరియర్లు, కా ర్గోలకంటే అతి తక్కువ ధరలకే పార్శిల్ సర్వీ సులు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్ర మంలో సేల్స్‌టీం లీడర్ రాజు, సభ్యుడు సురే శ్, ఆపరేషన్ టీం సభ్యులు అన్వేశ్, చంద్ర మౌళి, రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

బెజ్జంకి, జూలై 25: ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వి రివిగా మొక్కలు నాటాలని జడ్పీ సీఈవో ర మేశ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. మండలంలోని రేగులపల్లి, గాగిల్లాపూర్, క్రా సింగ్ గ్రామాల్లో మొక్కలు నాటే ప్రదేశాలు, వన నర్సరీలను ఆయన పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. ఆయన వెంట ఎంపీడీవో ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

చెప్యాలలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న యువకులు

మిరుదొడ్డి, జూలై 25 : మండలంలోని చెప్యాల గ్రామంలో ఈ నెల 11న మర్రి పల్లి రేఖ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. గురువారం గ్రామానికి చెందిన యువకులు తల్లి దండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్ల లు శ్రద్ధ, ముకేశ్‌లకు రూ.37 వేలు ఆర్థిక సహాయం అందజేసి మానవ త్వాన్ని చాటుకున్నారు.

శంకర మఠంలో సప్తాహం

శృంగేరి శంకర మఠంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వేద పండితులు

సిద్దిపేట అర్బన్, జూలై 25 : మండల పరిధి లోని కిష్టసాగర్ గ్రామ పరిధిలోని సదానంద భారతీ తీర్థ వైదిక పాఠ శాల, శృంగేరి శంకర మఠంలో వారం రోజు ల పాటు శ్రీకృష్ణ యజు ర్వేద స్వాహాకార సప్తా హం జరగనున్నది. గురువారం యజు ర్వేద స్వాహాకార సప్తా హం లో భాగంగా మొదటి రోజు హోమంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమం శ్రీ సదానంద భారతీ తీర్థ వైదిక పాఠ శాల పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వేద పండితుల ఆధ్వర్యంలో ఈ నెల 31వ రకు కొనసాగుతుంది. ఈ నెల 31న మహా పూర్ణాహుతితో సప్తాహం ముగుస్తుందని ఆలయ అర్చకులు వెల్లడించారు. వారం పాటు జరిగే ఈ ఆస్తిక మహాశయులు వీక్షిం చి వేద పురుషుల అనుగ్రహాన్ని పొందాలని శ్రీ శృంగేరి శంకర మఠం నిర్వాహకులు తెలిపారు.

కేటీఆర్‌కు సన్మానం

కేటీఆర్‌ను సన్మానిస్తున్న ఏకానందం తదితరులు

చేర్యాల, జూలై 25 : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మేడిగడ్డ బరాజ్ సందర్శ నలో భాగంగా గురువారం కరీంనగ ర్‌కు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర కార్య దర్శి ఉల్లెంగల ఏకానందం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

హుస్నాబాద్‌రూరల్, జూలై 25 : విద్యా ర్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండా లని హుస్నాబాద్ ఎస్సై తోట మహేశ్ అన్నారు. గురువారం మండలంలోని మీర్జా పూర్ జడ్పీహెచ్ఎస్‌లో పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు మహిళా రక్షణ చట్టా లు, షీటీమ్ విధులు, ర్యాగింగ్, ఈవ్‌టీ జింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలు తది తర వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థిదశ కీలకమని క్షణికావేశంలో ఎలాం టి నేరాలకు పాల్పడినా జీవితకాలం శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై మల్లేశం, పోలీస్ సిబ్బంది సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్, ప్రధానోపాధ్యాయులు వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటికో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

దోమల నివారణ మందును చల్లిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూలై 25: ప్రతి ఇంటి లో వర్షపు నీరు ఇంకేలా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 20వ వార్డులో గురువారం అప్నా భీమారి భగావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో వర్షపునీరు నిలిచిన ప్రాంతాల్లో బ్లీచింగ్, దోమల నివారణ మం దు చల్లించడంతోపాటు మిషన్‌భగీరథ మంచినీటి పైపులకు ఆన్‌ఆఫ్ సిస్టం ఏర్పా టు, మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించే పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏఈ సాయిప్రణీత్, కౌన్సిలర్ వాల సుప్రజ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, హరితహారం సూపర్‌వైజర్ జాలిగాం శంకర్, ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికా రులు మమత, సాంబరాజు, ఆర్పీ వెంకట లక్ష్మి, జవాన్లు సారయ్య, ప్రభాకర్‌తోపాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

నంగునూరు, జూలై 25 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతి